# ఆశీర్వాద సభకు అశేష జనవాహిని


వికారాబాద్ : చేవెళ్ల సభకు బయలుదేరుతున్న మాజీ ఎమ్మెల్యే ఆనంద్, పార్టీ నాయకులు

**వికారాబాద్ జిల్లా నుంచి చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా పెద్దఎత్తున తరలివెళ్లిన బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు**

వికారాబాద్, ఏప్రిల్ 13 : బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు ఖాయమని బీఆర్ఎస్ పార్టీ వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆనంద్ అన్నారు. శనివారం సాయంత్రం చేవెళ్లలో జరిగే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ భారీ బహిరంగ సభకు వికారాబాద్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం నుంచి బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 10 సంవత్సరాల్లో తెలంగాణ ప్రజలు సంతోషంతో ఉన్నారన్నారు. కాంగ్రెస్ హయాంలో మళ్లీ కష్టాలు ఎదురవుతున్నాయని తెలిపారు. కరెంట్ కోతలు, తాగునీరు, రైతు కష్టాలు మొదలయ్యాయన్నారు. చేవెళ్ల గడ్డపై మరోసారి కాసాని గెలుపు ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.


తాండూరు : బీఆర్ఎస్ సభకు వెళుతున్న మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి, నేతలు

## బీఆర్ఎస్‌దే హ్యాట్రిక్..

పరిగి : చేవెళ్ల పార్లమెంటు స్థానంలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయమని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం సాయంత్రం చేవెళ్లలో జరిగిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బహిరంగ సభకు పరిగి నియోజకవర్గం నుంచి తరలివెళ్తున్న పార్టీ నాయకులు, కార్యకర్తల వాహనాలను పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జి గట్టు రాంచందర్ రావుతో కలిసి మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేవెళ్ల గడ్డపై మరోసారి బీఆర్ఎస్ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. పదేండ్ల బీజేపీ పాలనలో చేవెళ్ల నియోజకవర్గానికి ఒనగూరిన ప్రయోజనం ఏమీ లేదన్నారు. రెండు జాతీయ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఈసారి బడుగు వర్గాల నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్‌కు టికెట్ ఇచ్చిందని, అన్ని వర్గాల ప్రజలు బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతు ప్రకటిస్తున్నారని, కాసాని జ్ఞానేశ్వర్ విజయం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురేందర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, శ్రీనివాస్, జంగయ్య పాల్గొన్నారు.


పరిగి : వాహనాలకు జెండా ఊపి ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి


దోమ : బడెంపల్లి గ్రామం నుంచి చేవెళ్ల సభకు తరలుతున్న నాయకులు, కార్యకర్తలు

## సభకు స్వచ్ఛందంగా..

తాండూరు : చేవెళ్లలో నిర్వహించిన బీఆర్ఎస్ సభకు మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో తాండూరు నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నేతలు ప్రత్యేక వాహనాల్లో పెద్దఎత్తున స్వచ్ఛందంగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పంజుగుల రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలన దేశానికే ఆదర్శంగా ఉండేదన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు ప్రతి క్షణం కష్టాలు పడుతున్నారని పేర్కొన్నారు. చేవెళ్ల పార్లమెంట్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో ఉన్న కాసాని జ్ఞానేశ్వర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. బీఆర్ఎస్ నుంచి హ్యాట్రిక్ సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. అందుకు తాండూరు నియోజకవర్గంలోని ప్రజలు బీఆర్ఎస్‌కు మద్దతు తెలుపుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.


పూడూరు : బహిరంగ సభకు తరలివెళ్తున్న మండల నాయకులు

## దోమ మండలం నుంచి..

దోమ : కేసీఆర్ అధ్యక్షతన జరిగే ప్రజా ఆశీర్వాద సభకు దోమ మండల పరిధిలోని బడెంపల్లి, అయినాపూర్, పాలేపల్లి, ఉదన్‌రావుపల్లి, బాస్‌పల్లి, గొడుగోనిపల్లి, బొంపల్లి, మోత్కూర్ తదితర గ్రామాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పెద్దఎత్తున తరలివెళ్లారు.

## పూడూరు మండలం నుంచి..

పూడూరు : ఎంపీపీ మల్లేశం, పార్టీ సీనియర్ నాయకులు బీఆర్ఎస్ పార్టీ జెండా ఊపగా.. మండల పరిధిలోని పలు గ్రామాల నుంచి బహిరంగ సభకు భారీ సంఖ్యలో ప్రజలు తరలివెళ్లారు. కార్యక్రమంలో పరిగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అజహరుద్దీన్, రైతు సమన్వయ సమితి కన్వీనర్ రాజేందర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకుడు నరసింహ, మండల వైస్ ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, సతీష్ పంతులు, శ్రీనివాస్‌గౌడ్, హరీశ్‌రెడ్డి, రామచంద్రయ్య, దయాగౌడ్, హకీం, విఠలయ్య, యాదవ్‌రెడ్డి, దయాకర్ ఆయా గ్రామాల పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.


ధారూరు : తరిగోపుల గ్రామం నుంచి చేవెళ్ల సభకు వెళుతున్న బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు

## ధారూరు మండలం నుంచి..

ధారూరు : మండల పరిధిలోని నాగారం, ఎబ్బనూరు, ధారూరు, చింతకుంట, హరిదాస్‌పల్లి, మున్నూర్ సోమారం, రుద్రారం, తరిగోపుల, గురుదోట్ల గ్రామాల నుంచి బహిరంగ సభకు ప్రజలు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. కార్యక్రమంలో మండల పరిధిలోని ఆయా గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## కులకచర్ల మండలం నుంచి..

కులకచర్ల : కులకచర్ల, చౌడాపూర్ మండలాల నుంచి ప్రజా ఆశీర్వాద సభకు బీఆర్ఎస్ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. కులకచర్ల పలువురు బీఆర్ఎస్ నాయకులు బీఆర్ఎస్ జెండా ఊపి వాహనాలను పంపించారు.


కులకచర్ల : చౌడాపూర్ మండలం నుంచి సభకు బయలుదేరుతున్న బీఆర్ఎస్ నాయకులు

# నిర్లక్ష్యం చేస్తే పెనుముప్పు..

- అప్రమత్తత.. ముందు జాగ్రత్తే మేలు..
- నేటి నుంచి అగ్నిమాపక వారోత్సవాలు
- ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమాలు
- అగ్నిప్రమాదాలకు.. డయల్ 101, ఎల్‌పీజీ గ్యాస్ సహాయానికి.. 1906



కొడంగల్, ఏప్రిల్ 13 : నిప్పును నిర్లక్ష్యం చేస్తే పెనుముప్పు తప్పదు. ఏదైనా అంటుకుంటే చాలు కళ్లు మూసి తెరిచేలోగా కాలి బూడిదగా మారుతుంది. అసలే ఎండాకాలం.. మండుతున్న ఎండలు.. గ్రామాల్లో మరీ జాగ్రత్తగా ఉండాల్సిన పరిస్థితి. ఈ నేపథ్యంలో ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలంటూ అగ్నిమాపక శాఖ హెచ్చరిస్తున్నది. గోడ పత్రికల ద్వారా విస్తృతంగా ప్రచారం చేస్తూనే మాక్ డ్రిల్స్ వంటివి నిర్వహిస్తూ చైతన్యవంతులను చేస్తున్నది. అగ్ని ఎన్నో విధాలా మనకు ఉపయోగపడుతున్నప్పటికీ.. ఏమాత్రం పొరపాటు చేసినా ప్రాణ, ఆస్తి నష్టానికి దారి తీస్తుందన్నది అక్షర సత్యం. ఈ నెల 14 నుంచి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా సిబ్బంది అగ్ని ప్రమాదాలు జరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తారు. దాంతో పాటు గోడ పత్రికల ద్వారా విస్తృతంగా ప్రచారం చేస్తూ.. బాలబాలికలకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, మాక్ డ్రిల్స్ వంటి వాటిని నిర్వహిస్తారు. ఇందులో భాగంగా శుక్రవారం స్థానిక 'కడా' కార్యాలయంలో కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, సీఏ శ్రీధర్‌రెడ్డి సమక్షంలో ఫైర్ స్టేషన్ అధికారి ప్రభాకర్ ఆధ్వర్యంలో అగ్నిప్రమాద వారోత్సవాల పోస్టర్‌ను విడుదల చేశారు.

## వారోత్సవాల ఉద్దేశం..

1944 ఏప్రిల్ 14న బాంబే పోర్టు విక్టోరియా పడవలో జరిగిన అగ్ని ప్రమాదంలో దాదాపు 66 మంది అగ్నిమాపక సిబ్బంది మృతిచెందారు. అప్పటి నుంచి ప్రతి ఏటా ఏప్రిల్ 14న అగ్నిమాపక శాఖ అధికారులు వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. కర్తవ్య నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అగ్నిమాపక సిబ్బందికి జోహార్లు అర్పించడంతోపాటు వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించడం, అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గుర్తించి వివరించడం ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశం. అగ్నిప్రమాద సయాల్లోనే కాకుండా వరదలు, రోడ్డు, రైలు, భూకంపాల వంటి ప్రమాదాల్లోనూ సంబంధిత శాఖ సేవలను అందిస్తున్నది. ప్రమాదాలు, ప్రకృతి వైపరీత్యాల్లో ప్రాణనష్టం జరగకుండా కాపాడడమే వీరి ప్రధాన కర్తవ్యం. ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించాలి. పేరు, పోన్ నంబర్, ప్రమాదం జరిగిన ప్రదేశం గురించి సంబంధిత శాఖకు వివరాలు అందించాలి.

## వంటింట్లో..

> వంటింటి కింద, పై భాగాల్లో గాలి వెలుతురు ఉండేటట్లు చూడాలి. చిన్నపిల్లలను వంట గదుల్లో వదలరాదు.

> చెడిపోయిన గ్యాస్ ట్యూబ్‌ను ఐఎస్ఐ మార్కుగల కొత్త ట్యూబ్‌తో వెంటనే మార్చుకోవాలి.

> ఎల్‌పీజీ వాడకం పూర్తయిన వెంటనే రెగ్యులేటర్ వాల్వ్ ఆఫ్ చేయాలి.

> గ్యాస్ లీకవుతున్నట్లు అనుమానం వస్తే వెంటనే రెగ్యులేటర్ వాల్వ్ ఆఫ్ చేయాలి. ఆ సమయంలో ఎలక్ట్రికల్ స్విచ్‌లు ఆన్, ఆఫ్ చేయవద్దు.

> మండుతున్న స్టవ్‌లో కిరోసిన్ పోయవద్దు

> వంట గదిలో కిరోసిన్, డీజిల్, పెట్రోల్, అదనపు గ్యాస్ సిలిండర్ వంటి వాటిని ఉంచవద్దు. వంట చేస్తున్నప్పుడు సరైన నూలు వస్త్రాలు, అప్రాన్ గాని ధరించాలి.

## ఇతరత్రా జాగ్రత్తలు..

> దుస్తులకు నిప్పంటుకుంటే పరుగెత్తవద్దు, నేలపై దొర్లాలి లేదా దుప్పటి చుట్టుకోవాలి.

> కాలిన శరీర భాగంపై చల్లని నీరు పోయాలి.

> పొగతో నిండుకున్న గదుల్లో మోచేతులు, మోకాళ్లపై పాకాలి. ముక్కుకు, నోటికి అడ్డంగా తడిగుడ్డ ఉంచి గాలి పీల్చడం ద్వారా పొగ, కార్బన్‌డయాక్సైడ్ పీల్చకుండా ఆపవచ్చు.

## పౌరులు, సంబంధీకుల పాత్ర..

> విద్యుత్ ప్రమాదాలపై నీటిని ఉపయోగించరాదు. పొడి ఇసుకను మాత్రమే వాడాలి.

> అగ్నిప్రమాదం సంభవించినప్పుడు ప్రథమంగా కరెంట్ మెయిన్ స్విచ్ ఆఫ్ చేసిన తరువాత సంబంధిత ఫైర్‌ను ఆర్పేందుకు ప్రయత్నించాలి.

> విద్యుత్ ప్రవహిస్తున్న తీగలపై అత్యవసర పరిస్థితుల్లో కార్బన్‌డయాక్సైడ్ ఎక్స్టెంగిషర్‌ను ఉపయోగించాలి.

> అగ్నిప్రమాద స్థలంలో అగ్నిప్రమాద సిబ్బందికి సహకరించాలి.

## గ్రామీణ ప్రాంతాలు..

> పూర్తిగా ఎండిన గడ్డిని మాత్రమే వాములుగా వేయండి.

> గడ్డివాముల నుంచి నివాస గృహాలను తప్పనిసరిగా 60 అడుగుల దూరం పాటించండి.

> పెద్ద గడ్డివాములకు బదులు చిన్న చిన్న గడ్డివాములను నిర్మించుకోండి.

> 'స్పాంటెనియస్ కంబస్టన్' జరగకుండా గడ్డివాము మధ్యలో ఖాళీలను ఏర్పాటు చేయండి.

> గుడిసె, గుడిసెకు మధ్య కనీసం 30 అడుగుల దూరం పాటించండి.

> ఏ విధమైన బహిరంగ మంటలను అనుమతించరాదు. వంట పొయ్యిలను పడుకునే ముందు ఆర్పివేయండి.

> అగ్ని నుంచి రక్షణ చర్యలకు తగినంత నీటిని నిల్వ చేయండి.

### స్కూళ్లు, ఆస్పత్రులు, షాపింగ్ మాల్స్‌లలో..

> స్కూళ్లు, షాపింగ్ మాల్స్, ఆస్పత్రులలో ఆర్‌సీసీ, కాంక్రీట్ శ్లాబులను మాత్రమే పైకప్పుగా వాడాలి.

> ఫైర్ అలారం, ఫైర్ స్మోక్ డిటెక్టర్లను అవసరమైన ప్రదేశాల్లో ఏర్పాటు చేసుకోవాలి.

> సెల్లార్లలో ఆటోమేటిక్ స్ప్రింక్లర్లను ఉపయోగించాలి.

> స్కూళ్లు, ఆస్పత్రులలో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు క్షేమంగా తప్పించుకునేందుకు సరైన ప్రణాళికను ఏర్పాటు చేసుకొని.. అది అందరికీ తెలిసేలా చర్యలు తీసుకోవాలి.

> షాపింగ్ మాల్స్‌లో ఎలక్ట్రికల్ సామగ్రిని ఐఎస్ఐ మార్కు కలిగిఉన్న వాటిని మాత్రమే వాడాలి.

> ఆస్పత్రులు, స్కూళ్ల వద్ద, బయటికి వెళ్లే మార్గాల్లో (మెట్లు, తలుపుల వద్ద) ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలి.

> తాటాకులు, గడ్డితో వేసిన పైకప్పును స్కూళ్లు, ఆస్పత్రులలో వాడవద్దు.

> ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్ జరిగినప్పుడు అగ్నిప్రమాదం సంభవించకుండా మినియేచర్ సర్క్యూట్ బ్రేకర్స్‌ను అమర్చుకోవాలి.

> పరిసరాల శుభ్రతను పాటించాలి. ఆవరణల్లో చెత్తాచెదారం లేకుండా చూడాలి.

> ప్రమాదం జరిగేందుకు ఆస్కారమున్న ప్రదేశాలను ముందుగా గుర్తించి ఆ ప్రాంతాలను అగ్నిప్రమాద రహితం చేయాలి.

> ఫ్లేమ్ ప్రూఫ్ మోటర్ స్పార్క్ స్విచ్‌లను మాత్రమే ఉపయోగించాలి.

> స్కూళ్లు, ఆస్పత్రులు, షాపింగ్ మాల్స్‌లలో అగ్ని ప్రమాదాలను అరికట్టేందుకు సరిపడే నీటిని, ఫిక్స్‌డ్ ఫైర్ ఫైటింగ్ వస్తువులను నిబంధనల మేరకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంచుకోవాలి.

> ఫైర్ ఎవాక్యుయేషన్ డ్రిల్లును ప్రతి మూడు నెలలకోసారి క్రమం తప్పకుండా ప్రాక్టీసు చేయాలి.

### అగ్నిప్రమాదాల నివారణకు జాగ్రత్తలు

> ఇంటిలోని వస్తువులను అల్మారాలు, సెల్ఫుల్లో సక్రమంగా ఉంచాలి. ఇంటిని పరిశుభ్రంగా ఉంచాలి.

> చిన్నపిల్లలకు అగ్గిపెట్టెలు, లైటర్లు, బాణాసంచా తదితర పదార్థాలు అందుబాటులో ఉంచకుండా జాగ్రత్త వహించాలి.

> కాల్చిన సిగరెట్లు, బీడీలు, అగ్గిపుల్లలు ఆర్పకుండా పడేయవద్దు.

> ఐఎస్ఐ ఎలక్ట్రికల్ వైరింగ్ పరికరాలనే ఉపయోగించాలి.

> పాడైన వైర్లను వాడవద్దు. ఓవర్‌లోడ్ వేయవద్దు. ఎలక్ట్రికల్ సాకెట్‌లో దాని సామర్థ్యానికి తగిన ప్లగ్‌లనే వాడాలి.

> బెడ్ మీద పడుకొని పొగ తాగవద్దు. ఇంటి నుంచి చాలా రోజుల బయటకు వెళ్లాల్సివస్తే ఎలక్ట్రికల్ మెయిన్ ఆఫ్ చేయాలి.


> పటాకులు కాల్చేటప్పుడు నైలాన్, పాలిస్టర్ దుస్తులు ధరించవద్దు.

> ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం జరిగితే ఆర్పేందుకు ఎల్లవేళలా నీటిని అందుబాటులో ఉంచుకోవాలి.


వారోత్సవాల పోస్టర్‌ను విడుదల చేస్తున్న కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, సీఐ శ్రీధర్‌రెడ్డి


అగ్ని ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఫైర్ సిబ్బంది (ఫైల్)


### అగ్నిప్రమాదాలను అరికడదాం..



అగ్నిప్రమాదాలను అరికట్టి, జాతి సంపదను కాపాడేందుకు కృషి చేద్దాం. అగ్ని ప్రమాదాలు సంభవిస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రమాదాలు జరగకుండా చేపట్టాల్సిన చర్యలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నాం. స్కూళ్లు, ఆస్పత్రులు, షాపింగ్ మాల్స్, గోదాముల్లో ప్రమాదం జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై వివరిస్తున్నాం. ప్రమాదం జరిగితే వెంటనే 101కి సమాచారం అందించాలి. ముఖ్యంగా వంట గ్యాస్ లీకేజైతే వెంటనే రెగ్యులేటర్ వాల్వ్‌ను ఆఫ్ చేయండి. ఎల్‌పీజీ గ్యాస్‌కు సంబంధించిన ఎలాంటి సహాయానికైనా 1906కు కాల్ చేయండి. అగ్నిప్రమాదాల సమయంలో అగ్నిమాపక సిబ్బందికి స్థానిక పౌరులు సహకరించాలి.

- ప్రభాకర్, ఎస్ఎఫ్ఓ, ఫైర్ స్టేషన్, కొడంగల్

### అవగాహన కల్పిస్తున్నాం..



అగ్ని ప్రమాదాలు జరుగకుండా తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. పట్టణ కూడళ్లు, ప్రధాన వ్యాపార సంస్థలు, స్కూళ్లు, ఫ్యాక్టరీలు, గోదాంల వద్ద అగ్ని ప్రమాదాలు సంభవిస్తే ఏ విధంగా జాగ్రత్తలు తీసుకోవాలో మాక్ డ్రిల్ చేసి పూర్తి అవగాహన కల్పిస్తాం.

- పవన్‌కుమార్, ఇన్‌చార్జి అధికారి, అగ్నిమాపక కేంద్రం, కొడంగల్

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-311823-All

★ KFC Hiring P/F Time Jobs in Hyd. SSC Pass, 18 yrs Abv. M&F. 13k with Food & Accom. PF/ Medical/ Bonus/ Incentive. Ph: 9392526486, 9704449461, 8688442326.
NT-136-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**IN THE HON'BLE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT CHEVELLA RANGA REDDY DISTRICT**
**IA.No. 826 OF 2022**
**IN**
**O.S.No. 244 OF 2022**

Between
Sri. Chakali Narsimha & anr. ..Petitioners/Plaintiffs
AND
Sri. Chakali Samaiah ...Respondents/Defendants

**COURT NOTICE**

To
Smt. K.Kranthi, W/o. Ajay Kumar Reddy
Aged about 45 years, Occ: House-wife,
R/o. Kondakal Village,
Shankerpally Mandal
Ranga Reddy District
...Respondent/Defendant No. 3

Please do take notice that the plaintiff has filed the above suit for Partition & Separate possession and for other reliefs against you & 4 others in respect of the land adm. Ac. 0-21 guntas in Sy. No. 177, 181,183,184 & 188 i.e. adm. Ac. 0-06, 0-04, 0-01 0-05 & 0-05 guntas respectively, situated at Kondakkal Village, Shankerpally Mandal, Ranga Reddy District That, the above I.A/suit is posted on **06-05-2024**, for your appearance in person or through counsel, therefore you are requested to make convenience to appear on the said date with material evidence before the Hon'ble court of the Junior Civil Judge at **Chevella** Ranga Reddy District. If you fail to appear on the said date the matter will be heard and decided in accordance with law.

(BY THE ORDER OF THE COURT)
**Sd/- S. VENU GOPAL, Advocate**
Cell No : 9705357711

**IN THE HON'BLE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT CHEVELLA RANGA REDDY DISTRICT**
**O.S.No. 244 OF 2022**

Between
Sri. Chakali Narsimha & anr. ..Plaintiffs
AND
Sri. Chakali Samaiah ...Defendants

**COURT NOTICE**

To
Smt. K.Kranthi, W/o. Ajay Kumar Reddy
Aged about 45 years, Occ: House-wife,
R/o. Kondakal Village,
Shankerpally Mandal
Ranga Reddy District
...Defendant No. 3

Please do take notice that the plaintiff has filed the above suit for Partition & Separate possession and for other reliefs against you & 4 others in respect of the land adm. Ac. 0-21 guntas in Sy. No. 177, 181,183,184 & 188 i.e. adm. Ac. 0-06, 0-04, 0-01 0-05 & 0-05 guntas respectively, situated at Kondakkal Village, Shankerpally Mandal, Ranga Reddy District That, the above suit is posted on **06-05-2024**, for your appearance in person or through counsel, therefore you are requested to make convenience to appear on the said date with material evidence before the Hon'ble court of the Junior Civil Judge at **Chevella** Ranga Reddy District. If you fail to appear on the said date the matter will be heard and decided in accordance with law.

(BY THE ORDER OF THE COURT)
**Sd/- S. VENU GOPAL, Advocate**
Cell No : 9705357711

**IN THE COURT OF THE HONOURABLE JUNIOR CIVIL JUDGE AT: CHEVELLA**
**O.S NO. 43 OF 2023**

Between:-
C. Narender Reddy …Plaintiff
And
Mohammed Tajuddin and others … Defendants

To
**D2. MOHAMMED OSMAN S/o Md. Buran, Aged about 44 years, Occ: Agriculture, R/o H.No. 1-29, Mirzapur, Pudur Mandal, Vikarabad District.**
**D4. SAYED KHAYYUM S/o Syed Yousuf, Aged about 48 years, Occ: Business, R/o H.No. 4-1-82/1, Sushash Nagar Colony, Vikarabad Town and District.**
**Defendant No. 2 and 4**

**NOTICE**

Whereas the plaintiff has instituted above suit for Declaration of Title and Injunction. You both are hereby summoned to appear before this court in person or through pleader to answer such all questions on the **16th day of April 2024** at 10.30 .M.
If you failed to appear before the court on **16-04-2024** at 10.30 AM either in person or through advocate the matter will be decided in your absence.

**//By order of the Court//**
**M.PRAVEEN KUMAR Advocate**
**#13-352. Opp New Court Building**
**SHADNAGAR TOWN, Dist.,R.R**

**ANDHRA PRADESH STATE FINANCIAL CORPORATION**
**(Incorporated under the State Financial Corporation Act. LX111 of 1951)**
**RANGAREDDY (WEST) BRANCH**
**PUBLIC NOTICE**

This is to inform to the public at large that A.P State Financial Corporation has sanctioned a term loan of **Rs.140.00 Lakhs** to **M/s. S.S.Constructions and Developers at Plot No.84, Tulja Bhavani Colony, Injapur.** Rangareddy Dist., represented by its Sole Proprietor **Sri Dharavath Srinivas** to meet the part of cost of construction of residential apartments on Development agreement basis at Plot Nos. 219 & 220 part in Sy. Nos. 237, 243 and 244 situated at Injapur (V), Abdullapurmet (M), Ranga Reddy District under Residential and Commercial Complexes Scheme. The Promoter is offering the following property towards Collateral Security for the above term loan.

**SCHEDULE OF PROPERTY**

**Sri D. Srinivas** is offering freehold interest in open land admeasuring 148 Sq.yds., covered by Plot Nos.12 Northern part and 13 Southern part, Sy.Nos. 117 and 118 parts situated at Injapur Village, Abdullapurmet Mandal, Ranga Reddy District under TurkaYamjal Municipality. The property is bounded by **North:** Plot No.13 Northern Part, **South:** Plot No.12 Southern part, **East:** 30' wide road and **West:** Plot Nos.20 and 21. The surety is claiming title to the above property by virtue of Registered Sale Deed Doc. No.3153/2024, dated 04-04-2024. Therefore. public are hereby cautioned not to enter into any contracts/agreement with the above borrower/surety in respect of above property. If any person/Financial Institution/Bank have any objections, with regard to the said property, please inform the undersigned in writing with documentary proof within 7 days from the date of this notice, otherwise the Corporation will proceed with equitable mortgage by way of Deposit of title deeds. Thereafter, no complaints shall be entertained and the mortgage created in favour of corporation is valid and binding on all the concerned.

**Sd/- SENIOR BRANCH MANAGER**
RANGAREDDY (WEST) BRANCH
A.P.STATE FINANCIAL CORPORATION
5-9-194, Chirag Ali Lane, HYD-500001
Place: Hyderabad
Date: 12-04-2024.

